BHARATH SAMACHAR DIGITAL

13, మార్చి 2026, శుక్రవారం భారత్ సమాచార్

మంగంపేట ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే జీఎంఆర్



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: జిన్నారం మున్సిపల్ పరిధిలోని మంగంపేట గ్రామంలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఖదీర్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆత్మశుద్ధికి, క్రమ శిక్షణకు, దైవారాధనకు రంజాన్ పవిత్ర మాసం ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, షేక్ హుస్సేన్, మైనార్టీ మత పెద్దలు, సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar